ప్రజాశక్తి

శనివారం 11 మే 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా



బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎఐసిసి అధ్యక్షులు ఖర్గే

ఏచూరి

డి.రాజా

ఇండియా వేదికలో ఉత్సాహం

• కిక్కిరిసిన సభా ప్రాంగణం • బహిరంగ సభ విజయవంతం

ప్రజాశక్తి-విజయవాడ : ఇండియా వేదిక అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ఆమ్‌ఆద్మీ, ఆర్‌జెడి పార్టీలు విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన భారీ బహిరంగ సభ విజయవంతమైంది. ఈ సభకు ఆయా పార్టీల శ్రేణులు వేలాదిగా తరలివచ్చాయి. జనంతో జింఖానా గ్రౌండ్ నిండిపోయి, చుట్టుపక్కల రహదారులపై నిల్చొని నేతల ప్రసంగాలను ఆసక్తిగా విన్నారు. హమాలీలు, చిరు వ్యాపారులు, అసంఘటిత రంగ కార్మికులు, ఆటో, భవన నిర్మాణ, ముఠా తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు పెద్దఎత్తున సభకు విచ్చేశారు. సభా ప్రాంగణంలో సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ జెండాలు రెపరెపలాడాయి. మూడు పార్టీలకు చెందిన జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు హాజరయ్యారు. సభ విజయవంతంతో ఆయా పార్టీల శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ సభ ఓ ప్రత్యేకతను సంతరించుకుందని అక్కడకు విచ్చేసిన ప్రజలు వ్యాఖ్యానించారు. దేశ ప్రజలను మోసం చేస్తున్న బిజెపి-మోడీని, బిజెపికి మద్దతునిస్తున్న టిడిపి, జనసేన ఓడించాలని, మోడీకి పరోక్ష మద్దతునిచ్చి ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్న జగన్ పాలనకు ప్రత్యమ్నాయంగా ప్రజా అజెండాను తీసుకెళ్లి, ప్రజల బాధలను పరిష్కరించేందుకు ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని నేతలు పిలుపునిచ్చారు. జాతీయ స్థాయిలో 28 పార్టీలు కలిసికట్టుగా ఒక వేదికపైకి రావడం, అలాగే రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ఆమ్‌ఆద్మీ, ఆర్‌జెడి, ఇతర లౌకిక శక్తులు, వాటికి మద్దతునిస్తున్న ప్రజాసంఘాలు, కార్మికవర్గం కలిసి కట్టుగా ఎన్నికల్లో పోటీచేస్తుండటం ఒక మంచి పరిణామమని సభకొచ్చిన ఆయావర్గాల ప్రజలు వ్యాఖ్యానించడం కనిపించింది. సభకు ముఖ్య అతిథులుగా ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, (మిగతా 2లో)

కూటమి విజయం తథ్యం

గన్నవరం సభలో చంద్రబాబు

ప్రజాశక్తి-గన్నవరం: రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా జనం ఉధృతంగా తరలివస్తున్నారని, వాళ్లను చూస్తుంటే తెలుగుదేశం కూటమి గెలుపు ఖాయంగా కనిపిస్తోందనిటిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. కష్ణాజిల్లా గన్నవరంలో శుక్రవారం జోరు వానలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.. జోరు వాన కురుస్తున్న లెక్కచేయకుండా ఆడబిడ్డలు రావడం చూసి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. గన్నవరం వస్తే వరుణుడు కరుణించాడని, విజయం మనదే అనుమానం లేదు.. అంటూ గట్టిగా చెప్పారు. తాడేపల్లి సైకో, గన్నవరంలోని పిల్ల సైకో లను ఇంటికి పంపడానికి జనమంతా సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. నవ మోసాలతో జగన్ రాష్ట్ర ప్రజలను మోసం చేశాడని, ఆ విషయం అందరికీ అర్థమైందని, ఈ ఎన్నికలతో జగన్ పీడ వదలడం ఖాయమని అన్నారు. ఈ సభలో మచిలీపట్నం జనసేన ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలసౌరి, టిడిపి గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, టిడిపి నాయకులు కొనకళ్ళ నారాయణ, కొల్లు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చంద్రబాబు

భారీ వర్షం... రోడ్లు, డ్రైన్లు ఏకం

ట్రాఫిక్‌తో జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు

విజయవాడ కృష్ణలంకలో చెరువును తలపిస్తున్న రహదారి

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో శుక్రవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లు, డ్రైన్లు ఏకమయ్యాయి. రహదారులు చెరువులను తలపించాయి. డ్రైన్లు పొంగిపొర్లాయి. రోడ్లపై వర్షం నీరు పెద్దఎత్తున నిలిచిపోవడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. విజయవాడ పిఎన్ బస్‌స్టేషన్ సమీప రైల్వే అండర్ బ్రిడ్జి కింద నీరు మోకాళ్లలోతులో నిలిచిపోయింది. ఆ నీటి ఉధృతిలో రెండు భారీ వాహనాలు చిక్కుకుపోవడంతో బ్రిడ్జికి రెండు వైపులా కిలోమీటర్ల పొడవున జాతీయ రహదారిపై వందల సంఖ్యలో (మిగతా 2లో)

నేటితో ప్రచారానికి తెర

• ఓట్ల అభ్యర్థన తారాస్థాయికి • నోట్లతో ప్రజలకు ఎర ?

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, విజయవాడ

ఎన్నికల ప్రచారానికి శనివారంతో తెరపడనుంది. ఈనెల 13న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో శనివారం సాయంత్రం ఐదు గంటలతో ప్రచార గడువు ముగియనుంది. ఆయా పార్టీల అభ్యర్థులు ఎన్నికల ప్రచారం ఉధృతం నిర్వహించారు. శుక్రవారం ఈ ప్రచారం తారాస్థాయికి చేరింది. తమ పార్టీల అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ ఆయా పార్టీల అగ్రనేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వైసిపి తరపున ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి సిద్ధం సభలు, బస్సు యాత్రతో విస్తృత ప్రచారం చేశారు. బిజెపి, టిడిపి, జనసేన కూటమి తరపున ప్రధాని మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రచారం నిర్వహించారు. అలాగే ఇండియా వేదిక తరపున ఎఐసిసి అధ్యక్షులు ఖర్గే, సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, ఎపిసిసి అధ్యక్షులు షర్మిల, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రచారం చేశారు. (మిగతా 2లో)

ఉద్యమాలు, పాలనలోనే కాదు...

ప్రజా సేవలోనూ కమ్యూనిస్టుల చరిత ఘనం

... కథనం మధ్య పేజీలో

మొదటిపేజీ తరువాయి

ఇండియా వేదికలో ఉత్సాహం

సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు, ఇండియా వేదిక పార్టీలను గెలిపించాల్సిన ఆవశ్యకతను వివరించారు. ముఖ్యనేతల ప్రసంగాలు ప్రజలను ఆలోచింప చేశాయి. సభ అనంతరం ఆయా పార్టీల తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులను ఖర్గే వేదికపై నుంచి ప్రజలకు పరిచయం చేశారు. రాత్రి ఏడు గంటలకు ప్రారంభమైన 9 గంటలకు ముగిసింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, మాజీ మంత్రి, ఎస్‌కెఎం రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీర రమేష్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి మాణిక్యం ఠాగూర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, కె.ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు కె శ్రీదేవి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జల్లి విల్సన్, అక్కినేని వనజ, ముప్పాళ్ల నాగ్వేరరావు, మహిళా సంఘం నాయకులు దుర్గాభవాని, ఆర్‌జెడి నాయకులు ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకర పద్మశ్రీ, నగర నాయకులు గురునాధం తదితరులు పాల్గొన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, కాంగ్రెస్ నగర అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు సభకు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు తొలుత అతిధులను వేదిక పైకి ఆహ్వానించారు. మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి ఈ సభ జరుగుతుందో లేదోననే ఆందోళనలో ఆయా పార్టీల శ్రేణులు ఉండగా, సాయంత్రానికి వర్షం ప్రభావం ఏమి లేకపోగా, వాతావరణం చల్లగా, ప్రశాంతంగా ఉండటంతో నేతల ప్రసంగాలు ఆసక్తిగా విన్నారు. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన కోర్టు తీర్పును ఆమ్ ఆద్మీతోపాటు కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ అగ్రనేతలు స్వాగతించారు. ఈ ఎన్నికలతోపాటు రానున్న కాలంలో ఇలాగే కలిసి కట్టుగా ప్రజా సమస్యలపై ఇండియా వేదిక పార్టీలు ఉద్యమించాలని సభావేదిక సాక్షిగా నేతలిచ్చిన పిలుపుతో సభ ముగిసింది.

నేటితో ప్రచారానికి తెర

ఓటుకు నోటుకు వైసిపి, టిడిపి సిద్ధం !!

ఎన్నికల ప్రచారం ముగిస్తున్న నేపథ్యంలో వైసిపి, టిడిపి, బిజెపి వంటి పార్టీలు ఓటుకు డబ్బు ఎర వేసే ప్రక్రియకు తెరలేపినట్లు తెలిసింది. ఓవైపు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూనే...మరోవైపు ఓటుకు-నోటు పంపిణీ చేసే కార్యక్రమాన్ని అత్యంత రహస్యంగా నిర్వహిస్తున్నట్లు తెలిసింది. పోలింగ్‌కు ముందే ఓట్ల కొనుగోలు ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు సమాచారం. ఆయా పార్టీల అభ్యర్థుల అనుయాయులు, నమ్మకం అనుకున్న వారికి ఈ డబ్బు పంపిణీ కార్యక్రమాన్ని అప్పగిస్తున్నట్లు సమాచారం. ఆయా పార్టీలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, ఓటర్లను ప్రభావితం చేయగల సామార్థ్యం ఉన్న వారిని ఎంపిక చేసుకున్నట్లు తెలిసింది. నియోజకవర్గం స్థాయిలో కనీసంగా 70 నుండి 80 శాతం ఓట్లు కొనుగోలు చేస్తేనేగాని చివరకు గెలుపొందడానికి అవసరమైన ఓట్లు రాలవనే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. ఓటు కొనుగోలు ప్రక్రియలో కొత్త కొత్త ఆలోచనలు, నూతన వరవడికి తెరలేపుతున్నారు. కులపెద్దలు, మత పెద్దలు, ఆయా సామాజిక తరగతుల్లో బలమైన వ్యక్తులను ఎంపిక చేసుకుంటున్నట్లు తెలిసింది. వారి వెనుకాల ఎంత మంది ఓటర్లు ఉన్నారనే అంచనాకు వచ్చి...వారి స్థాయిని బట్టి డబ్బులు ఎర వేస్తున్నట్లు సమాచారం. పశ్చిమ నియోజకవర్గంలో ఓడిపోతాననే భయంతో ఓ పార్టీ అభ్యర్థి ఓటుకు ఎంతైనా ముట్టచెప్పి కొనుగోలు చేసే పనిలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. అలాగే సెంట్రల్ నియోజకవర్గంలో గత అనుభవాలను పరిగణలోకి తీసుకొని డబ్బులు బయటకు తీయకపోతే గెలిచే పరిస్థితి ఉండదని వైసిపి, టిడిపిలకు చెందిన పలువురు తమ సన్నిహితులు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో చేసేది లేక...ఆయా పార్టీల అభ్యర్థులు ఓట్ల కొనుగోలుకు భారీ మొత్తంలోనే డబ్బు బయటకు తీసినట్లు తెలిసింది. ఒక్కో ఓటుకు రూ.1000 నుండి రూ.4 వేల వరకూ పంపిణీ చేస్తున్నట్లు తెలిసింది. ఎక్కడికక్కడ ఓట్ల కొనుగోలు ప్రక్రియను వారం పది రోజుల నుంచే నడుపుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. వీటికి భిన్నంగా వామపక్షాల అభ్యర్థులు ప్రజల కోసం తాము చేసిన పోరాటాలను వివరిస్తూ, ప్రజాబలమే తమను గెలిపిస్తాయనే నమ్మకం, విశ్వాసంతో ముందుకు సాగుతున్నారు.


వన్‌టౌన్ రోడ్లు జలమయం

భారీ వర్షం... రోడ్లు, డ్రైన్లు ఏకం

వాహనాలు నిలిచిపోయాయి. దీంతో సుమారు రెండు గంటలపాటు ట్రాఫిక్ స్తంభించింది. ఆర్టీసి బస్సులు, ఇతర వాహనాలు రహదారిపై చిక్కుకుపోయి ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించక తప్పలేదు. మధ్యాహం 2.30 గంటల సమయంలో ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై గంటసేపు భారీ వర్షం కురిసింది. బలమైన గాలులు వీచాయి. వర్షంలో వాహనాల రాకపోకలు, పాదచారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విజయవాడ నగరంలో ప్రధానంగా నిర్మలా కాన్వెంట్, మొగల్రాజపురం, ఆనాడు రోడ్డు, పంటకాలువ, చుట్టుగుంట, కృష్ణలంక, భవానీపురం, బెంజిసర్కిల్, బీసెంట్ రోడ్డు, పంజా సెంటర్, విజయా డైరీ ఏరియా, సొరంగం ఏరియా తదితర ఏరియాల్లో వర్షం నీటిలో రహదారులు మునిగిపోయాయి. వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాదచారులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నగరపాలక సంస్థ సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉండటంతో ఆయా లోతట్టు ప్రాంతంలో నిలిచిపోయిన నీటిని బయటకు పంపించడానికి ఎటువంటి అవకాశం లేకుండాపోయింది. నీటిలోనే అతికష్టంపై ప్రజలు తిరగాల్సి వచ్చింది.

లింకు దస్తావేజు పోయినది

గుంటూరుజిల్లా, చీరాల సబ్ డి॥ యిలాకా బుర్లవారిపాలెం గ్రామపంచాయతీ ఏరియాలో చేరిన ఈపురుపాలెం గ్రామ డి.నెం. 889, ప్లాటు నెం. 27. డోర్ నెం. 7-158 ర్లు దాఖలా చ.గ. 600లు స్థలము దస్తావేజు నెం. 536/1968 రు గల ఒరిజినల్ లింకు దస్తావేజు కవరు ది. 20-02-2024వ తేదీన విజయవాడ బస్‌స్టాండ్ నుండి టూ వీలర్‌పై యనమలకుదురు వెళ్ళుచుండగా దారిలో సదరు ఒరిజినల్ లింకు దస్తావేజు గల కవరు పోయినది. సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది వారికి అందజేయగలరు.

వడ్లమూడి శ్రీదేవి,
ఫోన్ : 9390553999

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ VII అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు

ఎం.వి.ఓ.పి. నెం. 427/2022

బిట్వీన్:
వైకుంటపు సుబ్బారావు & 3 Others -**పిటీషనర్స్**
మరియు
షేక్ అమీర్‌బాషా & 2 Others -**రెస్పాండెంట్స్**

టు:
1వ రెస్పాండెంట్: షేక్ అమీర్ బాషా, తండ్రి: దస్తగిరి, మగ, వయస్సు 38 సం॥లు, లారీ డ్రైవర్, గురుకుల జక్కముడి, వైఎస్ఆర్ కాలనీ, విజయవాడ, కృష్ణా జిల్లా (లారీ డ్రైవర్ బేరింగ్ నెం. AP 16 TH 9109)

పై నెంబర్ గ్రంధములో మీరు 1వ రెస్పాండెంట్ అయి ఉన్నారు. మేము ఎన్నిసార్లు కోర్టు ద్వారా మీకు సమన్లు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం పత్రిక ముఖముగా తెలియజేయునది ఏమనగా, **ది. 27-05-2024వ తేదీన** పై నెంబరు గ్రంధములో శ్రీ కోర్టు వారి ఎదుట మీ హాజరు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గానీ, లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల సదరు పై నెంబర్ గ్రంధములో మీ యొక్క పరోక్షముగా విచారించబడును.

మాగంటి లక్ష్మణ్‌కుమార్
కె.వి.ఎస్.సోమయాజి, న్యాయవాదులు
ఏలూరు, సెల్: 9885279889

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ VII అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు

ఎం.వి.ఓ.పి. నెం. 708/2022

బిట్వీన్:
పఠాన్ హసీనా & Another -**పిటీషనర్స్**
మరియు
బసవ అప్పారావు & 2 Others -**రెస్పాండెంట్స్**

టు:
2వ రెస్పాండెంట్: బిరుదు వరలక్ష్మి, తండ్రి: బిరుదు రమేష్, స్త్రీ, వయస్సు తెలియదు, ఆటో యజమాని, అడ్రస్: ఎఫ్-బ్లాక్-288, వాంబే కాలనీ, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్. (ఆటో యజమాని బేరింగ్ నెం. AP 39 Y 2701)

పై నెంబర్ గ్రంధములో మీరు 2వ రెస్పాండెంట్ అయి ఉన్నారు. మేము ఎన్నిసార్లు కోర్టు ద్వారా మీకు సమన్లు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం పత్రిక ముఖముగా తెలియజేయునది ఏమనగా, **ది. 08-07-2024వ తేదీన** పై నెంబరు గ్రంధములో శ్రీ కోర్టు వారి ఎదుట మీ హాజరు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గానీ, లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల సదరు పై నెంబర్ గ్రంధములో మీ యొక్క పరోక్షముగా విచారించబడును.

మాగంటి లక్ష్మణ్‌కుమార్
కె.వి.ఎస్.సోమయాజి, న్యాయవాదులు
ఏలూరు, సెల్: 9885279889

FORMAT C-1
(FOR CANDIDATE TO PUBLISH IN NEWS PAPERS, TV)
DECLARATION ABOUT CRIMINAL CASES

As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **NIPPULAPALLI KOTESWARA RAO**
Door No. 6-25, Peddapuram (V), Veerulapadu (M), NTR District.
Name of Political Party : **INDEPENDENT**
Name of Election : **APLA- GENERAL ELECTION-2024**
Name of Constituency: **83-(SC) NANDIGAMA ASSEMBLY CONSTITUENCY**

I, **NIPPULAPALLI KOTESWARA RAO** (name of candidate), a candidate for the above mentioned election, declare for public Information the following details about my Criminal antecedents.

(A) PENDING CRIMINAL CASES

Sl.No.	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)
1.	Junior Civil judge Nandigama	CC No. 233/2023 05/11/2023	P.I.	323, 509, f/w 34 IPC
2.	Junior Civil Judge Nandigama	CC No.264/2023 13/12/2023	P.I.	2 PINHA

(B) Details about cases of conviction for Criminal Offences :

Sl.No.	Name of Court & date(s) of order(s)	Description of office(s) & Punishment Imposed	Maximum Punishment
NA	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/- **NIPPULAPALLI KOTESWARA RAO**

FORMAT C -1
DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **BOPPANA GANDHI**
S/o. Boppana Raghavendra Rao
Resident of D.No.24-28-6/24, Edupuganti Lakshmana Rao Street, Durgapuram, Vijayawada-520003, NTR District, AP.
Name of Political Party : **INDEPENDENT**
Election to Andhra Pradesh State Legislative Assembly from 80 -**Vijayawada Central Assembly Constituency.**

I **BOPPANA GANDHI,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

SL No.	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	1 Addl Chief Metropolitan Megistrate Vijayawada	3265/2020 Dated: 01-10-2020 Machavaram PS FIR No. 278/2020	Part Heard Trial	Under sections 188,269 of IPC and section 179(1) R/w 177 MV Act 2016 and section 51(b) of Disaster Management Act -2005 in crime No 278/2020 of Macha varam PS Vijayawada city.

(B)Details about cases of conviction for criminal offences

SL No.	Name of Court & Date(s) of Order(S)	Description of office(s) & Punishment imposed	Maximum Punishment Imposed
1	NIL	NIL	NIL

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలని, పోలింగ్ సజావుగా జరిగేందుకు కషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, వీఆర్వోలతో శుక్రవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పోలింగ్ సజావుగా జరిగేందుకు తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీఆర్వోలు వారి పరిధిలో ప్రతి పోలింగ్ కేంద్రం తనిఖీ చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన ఫర్నిచర్, విద్యుత్, తాగునీరు, టాయిలెట్స్ కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత విఆర్వోలదే అన్నారు. ఈనెల 13వ తేదీ పోలింగ్ నిర్వహణ సందర్భంగా 12వ తేదీ మధ్యాహ్నం పోలింగ్ సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారన్నారు. పోలింగ్ కేంద్రంలో టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచాలని, 12వ తేదీ రాత్రి వారు పోలింగ్ కేంద్రంలోనే బస చేయడానికి అవసరమైన ఏర్పాట్లతోపాటు, వారికి టి, స్నాక్స్, రాత్రి భోజనంతో పాటు 13వ తేదీ ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, మధ్యలో ఉదయం సాయంత్రం స్నాక్స్ అందించాలని వీఆర్వోలకు సూచించారు. అవసరమైన నిధులు ముందుగానే వీఆర్వోల అకౌంట్లో వేయడం జరుగుతుందన్నారు. వేసవి కాబట్టి ఉదయం సాయంత్రాలు ఎక్కువగా పోలింగ్ జరగవచ్చు, ఎక్కడైనా పోలింగ్ ఆలస్యం అయితే తగిన విద్యుత్తు లైటింగ్ ఉండేలా చూడాలన్నారు. ఓటర్లకు షామియానాలు, కుర్చీలు, తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులైన ఓటర్లకు వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో మెడికల్ క్యాంపులు పెట్టాలన్నారు. ఓటర్లకు సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి వోటర్ స్లిప్పులు అందించాలన్నారు. పోలింగ్ సజావుగా జరిపించే బాధ్యత సహాయ రిటర్నింగ్ అధికారులేనన్నారు. డి ఆర్ వో కె చంద్రశేఖర రావు, ఎన్నికల విభాగం సమన్వయ అధికారి దుర్గా కిషోర్, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, ఎన్నికల సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

వంశీ గెలుపునకు సహకరించాలి : తోట

ప్రజాశక్తి-గన్నవరం : ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేగా వల్లభనేని వంశీ ని మరో మారు గెలిపించుకోవడానికి కాపు సోదరులందరూ పనిచేయాలని వైయస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కాపు ఐక్య సమ్మేళనం గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు తోట వెంకయ్య అన్నారు. గన్నవరం ఉంగుటూరు మండలాల్లో ని పలు గ్రామాల్లో కాపు సంఘీయులతో ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరిని పలుకరిస్తూ వారికి గల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కషి చేస్తానని తెలిపారు. వంశీ పిలిస్తే పలుకుతారని అన్నారు. సొంత నిధులు కోట్లు ఖర్చు పెట్టినట్లు చెప్పారు. మే 13 వ తేదీన జరగబోవు ఎన్నికలలో గన్నవరం అసెంబ్లీ అభ్యర్థి వంశీ , మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు లకు సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో వారిని గెలిపించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

ప్రచారంలో మాట్లాడుతున్న కైలే అనిల్‌కుమార్

కొడాలి నానిని గజ మాలతో సత్కరిస్తున్న దృశ్యం

వైసిపితోనే బిసిలకు న్యాయం : కొడాలి నాని

ప్రజాశక్తి - గుడివాడ : బీసీ వర్గాలను ఆదరించడంలో సీఎం జగన్ ఎప్పుడూ ముందే ఉంటారని కష్ణా జిల్లాతో పాటు రాష్ట్రంలో అనేక చోట్ల జనరల్ స్థానాల్లో మేయర్లుగా, జడ్పీ చైర్మన్‌లుగా బీసీలకు అవకాశం ఇచ్చారని మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వై. నాగార్జున యాదవ్‌లు అన్నారు. గుడివాడ వికెఆర్,విఎన్‌బి కళాశాల ఆడిటోరియంలో గుడివాడ నియోజకవర్గ యాదవ సంఘీయుల ఆత్మీయ సమావేశం గురువారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులను గుడివాడ మున్సిపల్ చైర్మన్‌గా చేస్తామని, గుడివాడ పురపాలక సంఘం పరిధిలోని రెండు ఎకరాల స్థలాన్ని యాదవ కళ్యాణ మండపానికి కేటాయించాలని మున్సిపాలిటీలో తీర్మానం చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యాదవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పనిచేస్తా

- అవనిగడ్డ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందే శ్రీరామమూర్తి

ప్రజాశక్తి మోపిదేవి : సంక్షేమం అభివద్ధి రెండు కళ్ళుగా పని చేస్తానని కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి అందే శ్రీరామమూర్తి పేర్కొన్నారు. అవనిగడ్డ నియోజక వర్గంలోని మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల మండలాలలో శ్రీరామమూర్తి గురువారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. మోపిదేవి మండలం లో రాత్రి 9 గంటలకు శ్రీరామ్ మూర్తి ర్యాలీ చేరుకుని మోపిదేవి దేవస్థాన పరిసర ప్రాంతంలో ప్రధాన పార్టీలకు దీటుగా శ్రీరామమూర్తి ప్రచారం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు, ఎన్డీఏ కూటమి అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ లపై విమర్శలు గుప్పిస్తూ, రాష్ట్రం అభివద్ధి పథంలో పయనించాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యపడుతుందని చెబుతూ, ప్రచారంలో ముందుకు వెళ తున్నారు. కేంద్రం, రాష్ట్రంలో అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ, అభివద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ, ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలతో పాటు వామపక్షాల నాయకులు ప్రచారంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమాలలో అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు దిడ్ల వీర రాఘవులు, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటేశ్వ రరావు, అధికార ప్రతినిధి కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో మాట్లాడుతున్న శ్రీరామ్‌మూర్తి

అర్హులందరికీ పథకాలు అందించా : కైలే

ప్రజాశక్తి-పెదపారుపూడి : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే రాజకీయాల బాటపట్టానని అందుకు ప్రజాకర్షణ కలిగిన పార్టీ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అని పామర్రు ఎంఎల్ఏ కైలే అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని భూషణగూళ్ళ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను కుల,మత, వర్గ, విభేదాలు లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించటానికి శక్తికి మించి కషి చేశానని అన్నారు. మరొకసారి సేవ చేయటానికి మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఆల రమేష్, నామా వెంకటేశ్వరరావు, జడ్పిటిసి మాజీ సభ్యురాలు మూల్పూరి హరీష, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు చేబ్రోలు సుజాత, తదితరులు పాల్గొన్నారు.

వెనిగండ్ల రాము ప్రచారం

ప్రజాశక్తి - గుడివాడ : తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వెనిగండ్ల రాము ఎన్నికల ప్రచారం శుక్రవారం తుది దశకు చేరుకుంది. పట్టణంలోని 12,13,14,15, 16,20,23,19,18,17 వార్డుల్లో విస్తతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, పట్టణ టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వార్డుల టిడిపి కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న వెనిగండ్ల రాము

ప్రజానాట్యమండలి కళాకారుల ప్రచారం

ప్రజాశక్తి -గన్నవరం : ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపిస్తేనే దేశానికి మనుగడ ఉంటుందని ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు కొండబాబు అన్నారు. శుక్రవారం సిపిఎం గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు, మచిలీపట్నం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గొల్లు కృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ బాపులపాడు మండలంలో విస్తత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాకారులు గ్రామాల్లో రాజకీయ గారడి, వీధి నాటికలు,పాటలతో ప్రజల్ని చైతన్య పరుస్తున్నట్లు చెప్పారు. బిజెపి దాని మద్దతు పార్టీలకు ఓటు వేస్తే ఏం జరుగుతుందో కళ్ళకు కట్టినట్లు చూపిస్తున్నట్లు తెలిపారు. కళాకారులు తమ కళారూపాలతో అందర్నీ ఆలోచింప చేస్తున్నామన్నారు. నేడు కంప్యూటర్ ప్రపంచంలో వీధి నాటిక ఒక ఆయుధంగా మలచుకొని, ప్రజల దగ్గరికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజలు పడే బాధలను, నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు ఏ విధంగా ఉన్నాయో చెబుతున్నట్లు వివరించారు. మోడీ అవినీతిపరులను పెంచి పోషిస్తున్నాడని, కొన్ని వేల కోట్ల రూపాయలు తిన్న విజయ్ మాల్యా లాంటి వాళ్ళ ప్రభుత్వం డబ్బులు ఎగ్గొట్టి తిరుగుతుంటే అలాంటి వాళ్ళని వదిలేసి ఒక సామాన్య రైతు బ్యాంకులో రుణం తీసుకుంటే వాడు ఇల్లు, చెంబు, చెంచాడు తనకా పెడతారని తెలిపారు. ఉత్తరాంధ్ర రైల్వే జోన్ ఇస్తాను, రాయలసీమకు ఉక్కు కర్మాగారాలు ఇస్తాను, కోస్తా ఆంధ్ర కు ప్రత్యేక హెూదా రాజధాని, విశాఖ స్టీల్ ప్లాంట్ ఇవన్నీ కాపాడుతాను అని చెబుతూ మోదీ చేస్తున్న అరాచకాలను వివరించారు. నేడు జగన్మోహన్ రెడ్డి అధికార పక్షంలో ఉండగా, చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నాడు కానీ వీళ్ళిద్దరూ నరేంద్ర మోడీకి ఉడిగం చేస్తున్నారని చెప్పారు. కళాకారులు కే ప్రభుదాసు,జి ప్రవీణ్, వీర్రాజు పేతురు సుజాత,ఎస్కే కాసిం పలువురు పాల్గొన్నారు.

పాటలు పాడుతున్న కళాకారులు

రోడ్డు ప్రమాదంలో పాస్టర్ మృతి

ప్రజాశక్తి ఘంటసాల : రోడ్డు ప్రమాదంలో ఫాస్టర్ కొక్కిలిగడ్డ ఇస్సాకు (25) మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని దాలిపర్రు గ్రామపరిధిలో జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం ఘంటసాల గ్రామపంచాయతీ పరిధిలోని దిరిశంవాని దళితవాడలో నివాసముంటున్న కొక్కిలిగడ్డ ఇస్సాకు దైవసేవకుడిగా కొనసాగుతున్నారు. ప్రతీరోజు మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగుల కొరకు పార్థనలు చేసి ఇంటికి వస్తుంటాడు. ఇదే క్రమంలో మచిలీపట్నం నుంచి చల్లపల్లి వైపుకు ఆటోలో వస్తున్న ఇస్సాకు దాలిపర్రు గ్రామ సమీపంలోని పలుగుల గండి వద్ద గుండెపోటు రావటంతో ఒక్కసారిగా ఆటోలో నుంచి కింద పడిపోడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ ప్రతాప్ రెడ్డి సంఘటనా ప్రాంతానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని బంధువు కొడాలి సునీల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో శుక్రవారం 300 మంది టిడిపి కార్యకర్తలు వైసీపీలో చేరారు. మండలంలోని కూరాడ లాకు దిగువకు చెందిన 300 మంది టిడిపి కార్యకర్తలకు వైసిపి కన్వీనర్ సాయన రవి, నాయకుడు పాలేటి చంటి పార్టీ కండువాలు కప్పి వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూరాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభంజనం విస్తుందనీ జగన్ సీఎం కావడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కసుకుర్తి బాబ్జి, మహా రెడ్డి మురళి, బలుసు జితేంద్ర, శాయన దుర్గాప్రసాద్, కోటప్రోలు నాగు, కిషోర్ నాయుడు, శంకర్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
శనివారం
11 మే 2024

ఎన్నికల నిర్వహణలో ప్రతి దశా కీలకమే : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : అధికారులకు విధుల నిర్వహణలో నైతికత, నిష్పక్షపాతం, నిజాయితీ కీలకమని.. అదే విధంగా ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎన్నికలను నిర్వహించడంలో ప్రతి దశా కీలకమేనని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ఈ నెల 13న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు, వివిధ అంశాలపై అవగాహన పెంపొందించు కోవడంలో భాగంగా జిల్లాకు వచ్చిన ఎనిమిది మంది 2023 బ్యాచ్ శిక్షణ ఐపీఎస్ అధికారులు శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్‌తో కలిసి శిక్షణ ఐపీఎస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్రం, జిల్లాకు సంబంధించిన భౌగోళిక, ఆర్థిక, సామాజిక విశిష్టతలను వివరించారు.

ఉద్యమాలు, పాలనలోనే కాదు...

ప్రజా సేవలోనూ కమ్యూనిస్టుల చరిత ఘనం

- సుందరయ్య దళాల 'మహా' సేవలు
- ప్రాణాలను ఫణంగా పెట్టి కరోనా మృతులకు అంత్యక్రియలు
- ఐసోలేషన్ కేంద్రాల ద్వారా బాధితులకు అండ

ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు పోరాటాలు, ఉద్యమాలు చేయడమే కాదు, ప్రజలకు కష్టం వచ్చినప్పుడు వారిని ఆదుకోవడంలోనూ, సేవలు చేయడంలోనూ, ఆపదలో ఉన్నప్పుడు తామున్నామంటూ ఆపన్న హస్తం అందించడంలోనూ ముందు పీఠిన ఉన్నారు. అవకాశం వచ్చినప్పుడు ప్రజా, జనరంజక పాలన చేయడంలోనూ అగ్రభాగాన నిలిచారు. ప్రజలన కరువు బారి నుండి కాపాడేందుకు బందరు కాల్వ తవ్వకం నుండి దివిసీమ ఉప్పెన సమయంలో వైద్య, ఇతర సేవలు అందించే వరకు, ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం నుండి కరోనా సమయంలో తమ ప్రాణాలను ఫణంగా కరోనా మృతులకు అంత్యక్రియలు నిర్వహించడం వరకూ కమ్యూనిస్టులు ప్రజలకు ఎన్నో చారిత్రాత్మక సేవలు అందించారు. అంతేకాదు... ప్రజాప్రతిని ధులుగానూ ఎన్నికై జనరంజక పాలన అందించారు. 1952లో మొట్టమొదటిసారిగా జరిగిన ఎన్నికల్లో ఎంతో మంది కమ్యూనిస్టు యోధలు శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. దివి ద్విసభ్య నియోజకవర్గం నుండి గుంటూరు బాపనయ్య, చంద్ర రామలింగయ్య, జగ్గయ్యపేట నుండి పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, మైలవరం నుండి వెల్లంకి విశ్వేశ్వరరావు, బందరు నుండి గుండాబత్తుల ఆంజనేయులు, తిరువూరు నుండి పేట రామారావు, నందిగామ నుండి వాసిరెడ్డి రామారావు, విజయవాడ నుండి తమ్మిన పోతరాజు, కంకిపాడు నుండి మైనేని లక్ష్మణస్వామి, గుడివాడ ద్విసభ్య నియోజకవర్గం నుండి గంజి రామారావు, కాట్రగడ్డ రాజగోపాలరావు శాసనసభ్యులు ఎన్నికై ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించి చట్ట సభల దృష్టికి ప్రజల సమస్యలను తీసుకెళ్లడంలో ఘనమైన పాత్ర నిర్వహించారు. ప్రజల మన్ననలు పొందారు. అలాగే విజయవాడ నగర పాలక సంస్థలో కమ్యూనిస్టులు 1981 నుండి 1986 వరకు, అలాగే రెండో దఫా 1995 నుండి 2000 వరకు అధికారాన్ని చేపట్టి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. అలాగే 2000 నుండి 2008 వరకు ప్రధాన ప్రతిపక్షంగా ఉండి ప్రజల ప్రయోజనాలను కాపాడడంలో సఫలీకృతమయ్యాయి. విజయవాడ కార్పొరేషన్ ప్రథమ మేయర్‌గా టి.వెంకటేశ్వరరావు (టివి) ఎన్నికయ్యారు. ఆ తర్వాత అయితా రాములు, లంకా గోవిందరాజులు మేయర్ బాధ్యతలు చేపట్టారు. డిప్యూటీ మేయర్‌గా వి.ఉమా మహేశ్వరరావు, స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా సిహెచ్.బాబూరావు ఎన్నికై ప్రజారంజక పాలన సాగించారు. ఇదే స్ఫూర్తితో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ఇండియా వేదిక బలపరచిన సిపిఎం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థిగా సిహెచ్.బాబూరావు, గన్నవరం నియోజకవర్గ అభ్యర్థిగా కళ్లం వెంకటేశ్వరరావు, సిపిఐ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగా జి.కోటేశ్వరరావు రంగంలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కమ్యూనిస్టులు ప్రజలకు అందించిన సేవల్లో కొన్నింటిని పరిశీలిస్తే....

కరోనా సెకండ్ వేవ్‌లో వైద్యం అందుబాటులో లేక ప్రజలు నానా అవస్థలు పడ్డారు. రోజు రోజుకూ విజృంభిస్తున్న వ్యాధిని చూసి ప్రజలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బతికారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా తమకు వ్యాధి ఎక్కడ సోకుతుందోననే ఆందోళన ప్రతి ఒక్కరినీ వెంటాడింది. ఈపరిస్థితుల్లోనే కరోనాతో చనిపోయిన వారి అంత్యక్రియలు నిర్వహించాలన్నా మృతుల కుటుంబ సభ్యుల్లో ఆందోళన నెలకొంది. పాడె మోయాలన్నా నలుగురు బంధువులు వెంటరాని దయనీయ పరిస్థితి అది. ఇటువంటి పరిస్థితిని సొమ్ము చేసుకునేందుకు కొందరు తీవ్రంగా ప్రయత్నించారు. ప్రజల అసహాయతను వ్యాపారంగా మార్చి ఒక్కో మృతుని కుటుంబం నుంచి వేలు, లక్షలు రూపాయలు దోచుకున్నారు. ఈ ఆందోళనకర పరిస్థితుల్లోనే భారత కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టు (సిపిఎం) తన ప్రత్యేకతను చాటుకుంది. రాజకీయపార్టీగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి, కరోనా సమయంలో వైద్య సేవల మెరుగు పరిచేందుకు ఉద్యమాలు, ఆదోళనలు నిర్వహించడంతోనే సరిపెట్టకుండా ప్రజాసేవలోనూ తాము ముందుంటామని చాటింది. దక్షిణభారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య పేరుతో అనేక ప్రాంతాల్లో సేవాదళాలను ఏర్పాటు చేసింది. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లోని విజయవాడ, తిరువూరు, మైలవరం, గన్నవరం, మచిలీపట్నం, గుడివాడ, చల్లపల్లి తదితర ప్రాంతాల్లో దళాలు రంగంలోకి దిగాయి. కరోనా బారిన పడి మృతిచెందిన వారి మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించాయి. మృతుల కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు రాత్రనక పగలనక ఏ సమయంలోనైనా కరోనా మృతదేహాలను శ్మశాన వాటికలకు తరలించి తమ 'మహా'ప్రస్థాన సేవలను అందించాయి. అంతేగాక కరోనా బాధితులకు సుందరయ్య సేవాల దళాలు, పలు ప్రజా సంఘాల ఆధ్వర్యాన ఐసోలేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి సిపిఎం శ్రేణులు సేవలందించాయి. ఆయా కేంద్రాల్లో టీ, టిఫిన్, రెండు పూటలా భోజనం, డ్రై ఫ్రూట్, బెడ్, మందులు వంటి సౌకర్యాలు కల్పించాయి. డాక్టర్లు, నర్సుల పర్యవేక్షణలో కరోనా బాధితులకు అండగా నిలిచాయి. పలువురు దాతలు స్పందించి ఆయా ఐసోలేషన్ కేంద్రాలకు, సుందరయ్య సేవా దళాలకు పిపిఇ కిట్లు కూడా అందించారు. సేవాదళ సభ్యుల ప్రత్యేక పర్యవేక్షణలో సేవలందుకున్న అనేక మంది కరోనాను జయించి సేవా దళాల సేవలను ప్రశంసించడం గమనార్హం. సుందరయ్య శతజయంతి, వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు.

మృతదేహాలకు అంత్యక్రియలు

విజయవాడ కార్పొరేషన్ పరిధిలో 14 మందితో ఏర్పాటైన దళం 21 మంది మృతదేహాలకు, తిరువూరు నియోజకవర్గ దళం 43 మంది మృతదేహాలకు, మైలవరం నియోజకవర్గ స్థాయి దళం 13 మంది మృతదేహాలకు, గన్నవరం నియోజకవర్గ స్థాయి దళం తొమ్మిది మృతదేహాలకు వారి వారి మతాచారాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించాయి. మృతదేహాలను శ్మశానానికి తరలించడానికి వాహనాలనూ ఉచితంగానే సమకూర్చాయి.

విజయవాడలో రక్తదాన శిబిరం (పాతచిత్రం)

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బాబూరావు (పాతచిత్రం)

మన్ననలు పొందిన సుందరయ్య హెల్త్ హెల్ప్‌లైన్

కోవిడ్ సెకండ్ వేవ్‌లో ప్రజలకు కోవిడ్‌కు సంబంధించిన వైద్య సలహాలను, సమాచారాన్ని ఉచితంగా అందించాలనే లక్ష్యంతో భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం) ఆధ్వర్యాన సుందరయ్య హెల్త్ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. సామాజిక బాధ్యత, సేవా తత్పరత కలిగిన నిష్ణాతులైన 17మంది డాక్టర్లు, 27 మంది వాలంటీర్లు సేవలందించారు. కేవలం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల నుండే కాకుండా రాష్ట్రం నలుమూలల నుండి ప్రజలు ఫోన్లు చేసి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కరోనా బాధితులు వారి నుండి సలహాలను, సూచనలను పొందారు. తర్వాతి కాలంలో మన రాష్ట్రంతోపాటు తెలంగాణా, తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా, ఢిల్లీ వంటి రాష్ట్రాల నుండి కూడా హెల్ప్‌లైన్‌కు ఫోన్ కాల్స్ వచ్చాయి. అమెరికా, ఆస్ట్రేలియాలో ఉన్న తెలుగు వారూ కొన్ని సమస్యలపై కాల్స్ చేసి సలహాలను తీసుకున్నారు. ప్రతి రోజూ ఉదయం 10 నుండి రాత్రి 8గంటల వరకు హెల్ప్‌లైన్ పనిచేసింది. ఏ సమయంలో కాల్స్ వచ్చినా వాలంటీర్లు, డాక్టర్లు వెంటనే స్పందించారు. ఎమర్జెన్సీ కేసులకు అర్ధరాత్రి కూడా కాలర్లకు కావల్సిన సమాచారాన్ని, సలహాలను అందించారు. కోవిడ్ వైద్యంతోపాటు ఇతర ఆరోగ్య సమస్యలు, పోస్ట్ కోవిడ్ సమస్యలు, పిల్లల్లో వచ్చే మిస్ సి సమస్యలు, ఆక్సిజన్ వివరాలు, మందుల లభ్యత, కోవిడ్ వైద్యం అందించే ఆస్పత్రుల వివరాలు, వ్యాక్సిన్ లభ్యత వంటి ముఖ్యమైన సమాచారాన్ని వెంటనే అందించి మన్ననలు పొందారు. రోజుకు సుమారు వంద మంది తమ సమస్యలపై కాల్స్ చేయగా, అందులో అత్యధిక భాగం కోవిడ్ వైద్యం కోసమే ఫోన్ కాల్స్ వచ్చాయి. ఇలా వేలాది మంది సుందరయ్య హెల్త్ హెల్ప్‌లైన్ ద్వారా సేవలు పొందారు. వాలంటీర్లు వీరి కోసం సుమారు 15 వేల కాల్స్ మాట్లాడారు.

బందరు కాల్వ పూడికతీత

అదో చారిత్రాత్మక ఘట్టం. ఆంధ్ర రైతాంగ ఉద్యమ చరిత్రలో...కాదు, భారత రైతాంగ చరిత్రలోనే అరుదైన ఘట్టం. 5 లక్షల 80 వేల ఎకరాలకు నీటి ఎద్దడిని తొలగించి, మరో 40వేల ఎకరాలను పల్లపు సాగులోకి తేగల కార్యక్రమం అది. అదే కృష్ణా కాలువల మరమ్మతు స్కీము. 1943-44 కాలాల్లో దేశంలో ముఖ్యంగా రాష్ట్రంలో తిండిగింజలకు కరువొచ్చింది. ప్రపంచ యుద్ధకాలపు అవసరాలను తీర్చడానికి, కరువు నివారణకు అధిక ఆహారోత్పత్తి అవసరమైంది. నీళ్లు లేకుండా పంట పండదు. ఒక వేళ నీళ్లున్నా.. పొలాలకు సక్రమంగా పారకున్నా.. పంటలు పండవు. అందుకే పుచ్చలపల్లి సుందరయ్య నేతృత్వంలో కమ్యూనిస్టు పార్టీ, రైతు సంఘాల ఆధ్వర్యంలో బెజవాడ నుంచి మూడు నాలుగు వేల మందితో నెలరోజులపాటు బందరు కాలువ పూడిక తీయించారు. రాష్ట్రం నలుమూలల నుండి విజయవాడకు వేలాది మంది వచ్చి బందరు కాలువ మరమ్మతులు జరిపారు. చరిత్రలో అదొక గొప్ప కార్యక్రమంగా నిలిచిపోయింది. అలాగే నిత్య జీవితావసర వస్తువుల బ్లాక్ మార్కెట్ నుండి ప్రజలను కాపాడటానికి కమ్యూనిస్ట పార్టీ ప్రజా రక్షణ దళాలను ఏర్పరచింది.

బందరు కాల్వ పూడికతీతను పర్యవేక్షిస్తున్న పుచ్చలపల్లి సుందరయ్య (పాతచిత్రం)

దివిసీమ ఉప్పెన బాధితులకు సేవలు

1977లో దివిసీమలో వచ్చిన ఉప్పెన సందర్భంగా సుందరయ్య.. పార్టీ అగ్ర నాయకుడు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రితో కలిసి పర్యటించారు. ఆపన్నులను పరామర్శించారు. వాలంటీర్ల దళాలనూ, వైద్య దళాలనూ ఆ ప్రాంతాలకు పంపించి అక్కడి బాధితులకు పార్టీ పరంగా విశేష సేవలందించే ఏర్పాట్లు చేశారు.

ఉప్పెన ముంపు ప్రాంతంలో పర్యటిస్తున్న బెంగాల్ సిఎం జ్యోతిబసు, సిపిఎం అగ్రనేతలు సుందరయ్య, గంగాధరరావు, కృష్ణాజిల్లా నేతలు అట్లూరి శ్రీమన్నారాయణ, వి.ఉమామహేశ్వరరావు, బొ మ్మారెడ్డి (ఫైల్)

ప్రజల దాహార్తి తీర్చిన చలివేంద్రాలు

వేసవి వచ్చిందంటే ఎవరు బడితే వారు ఎనిమిది వాసాలు, 20 తాటాకులు, రెండు కుండలు పెట్టి చలి వేంద్రం తెరిచామని హడావుడి చేస్తుంటారు. ఇటువంటి వారిలో ఎమ్మెల్యేలు, ఎంపిలూ, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు అందరూ ఉంటారు. అయితే అవి ప్రారంభించిన రెండు మూడు రోజులు మాత్రమే పనిచేస్తాయి. తరువాత దాని ఆలనా పాలనా చూసుకునేవారుండరు. ప్రారంభించిన రోజు పేపర్లో వచ్చిన వార్త క్లిప్పింగులు తీసుకుని తామూ చలివేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పుకుంటారు. ఆచరణలో అవేమీ పనిచేయవు. ఈ నేపథ్యంలో ఇటువంటి ప్రచార ఆర్భాటానికి విరుద్ధంగా, ప్రజలకు మంచినీటిని అందించడమే ధ్యేయంగా సిపిఎం చలివేంద్రాలు ఏర్పాటు చేసింది. సిపిఎం అగ్రనేత పుచ్చలపల్లి సుందరయ్య శత జయంతి ఉత్సవాల సందర్భంగా విజయవాడ డాబాకొట్లు సెంటర్, ప్రకాష్‌నగర్, ఎన్‌టిఆర్ సర్కిల్, మాచవరం డౌన్, కృష్ణలంక సత్యం హోటల్, బస్టాండు, వస్త్రలత, వన్‌టౌన్ నెహ్రూబొమ్మ సెంటర్, దుర్గాపురం సంగీత కళాశాల, పుష్పా హోటల్, వాటర్ కూలర్లతో చలివేంద్రాలు ఏర్పాటు చేసింది. ఈ చలివేంద్రాల్లో పూర్తిగా మినరల్ వాటర్‌ను సరఫరా చేసింది. వాటర్ కూలర్లనూ పెట్టింది. దీని నిర్వహణ కోసం ప్రతి కేంద్రంలోనూ ఒకరిని నియమించింది. దీంతో ఎక్కువమంది ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకున్నారు. తమ దాహార్తిని తీర్చుకున్నారు. నగర చరిత్రలో ఇంత పెద్దఎత్తున విజయవంతంగా చలివేంద్రాలను ఏర్పాటు చేసి నగరవాసుల దాహార్తిని తీర్చిన ఘటనలు ఎప్పుడూ లేవు.

ఐసొలేషన్ సెంటర్లు

విజయవాడ నగరంలో మూడు ఐసొలేషన్ సెంటర్లు, తిరువూరు ఒక ఐసొలేషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. విజయవాడ గవర్నరుపేట బాలోత్సవ్ భవన్, బిఆర్‌టిఎస్ రోడ్డులోని సిఐటియు కార్యాలయం, రాణిగారితోటతోపాటు తిరువూరులోనూ ఐసొలేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా ఐసోలేషన్ కేంద్రాల్లో వందలాది మంది కరోనా బాధితులు పూర్తిగా కోలుకుని క్షేమంగా ఇళ్లకు వెళ్లారు. మచిలీపట్నంలో 268 మంది కరోనా బాధితుల ఇళ్లకు వెళ్లి భోజనాలను పంపిణీ చేశారు.

సభలో ప్రసంగిస్తున్న ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, చిత్రంలో కాంగ్రెస్ విజయవాడ ఎంపి అభ్యర్థి భార్గవ్, విజయవాడ సెంట్రల్ సిపిఎం అభ్యర్థి సిహెచ్.బాబూరావు, పశ్చిమ సిపిఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు తదితరులు

విజయవాడలో జరిగిన ఇండియా వేదిక బహిరంగ సభ దృశ్యమాలిక

మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

కె. రామకృష్ణ

మాట్లాడుతున్న కాంగ్రెస్ బందరు పార్లమెంటు అభ్యర్థి గొల్లు కృష్ణ

ఎంఎ గపూర్

పాటలు పాడుతున్న ప్రజానాట్యమండలి కళాకారులు

దోనేపూడి కాశీనాథ్

బి.రమణారావు

డి.శంకర్

ఆప్ నాయకులు

కళారూపాల ప్రదర్శన

బహిరంగ సభకు హాజరైన ప్రజానీకం

నివాళులర్పిస్తున్న దృశ్యం

సిపిఎం కార్యకర్త శివరామకృష్ణ మృతి

శివరామకృష్ణ (ఫైల్)

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు సుందరయ్య కాలనీకి చెందిన సిపిఎం సీనియర్ కార్యకర్త దమ్మాలపాటి శివరామకృష్ణ (68) శుక్రవారం తెల్లారు జామున తన నివాసంలో గుండె పోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. సిపిఎం రాష్ట్ర నాయకులు బి.అర్.తులసీరావు, జిల్లా సీనియర్ నాయకులు ఎస్.నాగేశ్వరరెడ్డి, గుళ్లపల్లి వెంకటరత్నం, పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్ర ప్రసాద్, మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లుతో కలిసి పార్టీ పతాకాన్ని మృతదేహంపై కప్పి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. శివరామకృష్ణ మృతి పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. సుందరయ్య కాలనీలో పేదలకు ఇళ్ల స్థలాల మంజూరు కోసం పార్టీ చేసిన ఉద్యమంలో శివరామకృష్ణ పాత్ర మరువలేనిదన్నారు. ప్రజా నాట్యమండలి కళాకారుడిగా అయన పాడిన పోరాట పటిమ పాటలు ప్రజలను ఎంతో ఆకర్షించాయని తెలిపారు. ఐద్వా నాయకులు ఎస్.కుమారి, పి.తులసీరాణి, పార్టీ నాయకులు ఆకుల రవి, పంతంగి శ్రీనివాసరావు, కూరపాటి వెంకటరత్నం, చప్పిడి సురేష్, చెరుకు సత్యనారాయణ, ఎస్‌కె.సత్తార్, పఠాన్ మస్తాన్ తదితరులు శివరామకృష్ణ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

మహిళ అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని శివాలయం వీధి బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో మహిళ అనుమానాస్పదంగా మృతి చెందింది. కస్తూరి (52) అనే మహిళ మెడలోని 30 గ్రాములు విలువ గల నాన్తాడు, చెవిదిద్దులు అపహరణకు గురవడంతో హత్యకు గురైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మాట్లాడుతున్న హఫీజ్ ఖాన్

ముస్లిములు ఏకంకండి : కర్నూలు ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - నందిగామ : చంద్రబాబు, బిజెపి కూటమికి ఓటేస్తే ముస్లింల 4 శాతం రిజర్వేషన్లు రద్దయిపోతాయి కర్నూలు ఎంఎల్‌ఎ హఫీజ్ ఖాన్ పేర్కొన్నారు. నందిగామ వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావుతో శుక్రవారం విలేకరుల సమావేశంలో కర్నూలు ఎంఎల్‌ఎ హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ బిజెపి ముస్లిం రిజర్వేషన్లు ఎత్తేస్తానని ప్రకటించిందన్నారు. జగన్ బహిరంగ సభలో ముస్లింల 4 శాతం రిజర్వేషన్ ఉండి తీరాల్సిందేనని చెప్పారు. పొత్తులో ఉన్న చంద్రబాబు నాయుడిది రెండు నాలుకల ధోరణి అన్నారు. వైసిపికి మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. మరోసారి వైసిపికి అండగా ఉండి గెలిపించాలని అభ్యర్థిస్తున్నానని ఎంఎల్‌ఎ అభ్యర్థి మొండితోక జగన్ మోహన్ రావు పేర్కొన్నారు.

తారాస్థాయికి ప్రచారం

కోటేశ్వరరావు విజయంతోనే బీసీలకు మేలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వెనుకబడిన కులాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రతినిధిగా కోటేశ్వరరావు విజయంతోనే బిసి వర్గాలకు మేలు జరుగుతుందని ఎపి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుద్ధవరపు వెంకట్రావ్ అన్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండియా కూటమి బలపర్చిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సిపిఐ అభ్యర్థి గుమ్మడిదల కోటేశ్వరరావుకు బీసీ సంఘాల ఐక్య వేదిక మద్దతు ప్రకటిస్తుందన్నారు. గతంలో విద్యార్థి నాయకుడుగా, కార్మిక సంఘ నాయకుడి పనిచేసిన కోటేశ్వరరావు విజయవాడ నగరంలో కార్పొరేటర్‌గా ప్రజలకు సేవలు అందించారని చెప్పారు. ప్రజా సమస్యలపై నిబద్ధతో పనిచేసే ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించటం ద్వారా వెనుకబడిన వర్గాల గొంతుకను చట్టసభల్లో ప్రస్తావించి ఆయా వర్గాల సమస్యలను పరిష్కరించేందుకు కషి చేస్తారని చెప్పారు. బ్యాలెట్ పేపర్‌లో సీరియల్ నంబరు 5 వద్ద 'కంకి - కొడవలి' గుర్తుపై ఓటు వేసి కోటేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. యాదవ సంఘం నగర కార్యదర్శి బొమ్మిడి వాసుదేవరావు యాదవ్ మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై స్పందించే స్థానికుడైన జి.కోటేశ్వరరావుకు ఓటు వేస్తే మన గల్లీకి తాను స్వయంగా విచ్చేసి సమస్యలపై స్పందిస్తారని, ఢిల్లీలో కూర్చునే నాయకులకు కాదు మనకు కావాల్సింది అన్నారు, విజయవాడ నగర శాలివాహన సంఘం అధ్యక్షులు భర్తవరపు దుర్గాప్రసాద్, నాయకులు చిత్రాతిపల్లి వెంకటేశ్వరరావు, అగ్నికుల క్షత్రియ సంఘం నగర మాజీ కార్యదర్శి మోకా దుర్గారావు (చిన్న), దళిత హక్కుల సంఘం నాయకులు వై.జోసుఫ్, ఏపీ రజక వత్తిదార్ల సంఘం ఎన్టీఆర్ జిల్లా నాయులు రాచాకుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

63వ డివిజన్లో సిపిఎం నాయకులు ప్రచారం

ప్రజాశక్తి - అజిత్‌సింగ్ నగర్ : సెంట్రల్ నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కె.శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావును గెలిపించాలని పిలిస్తే పలికే నాయకులు కావాలని ప్రజల అవసరాలకు స్పందించే నాయకులు అవసరమని విజయవాడ అభివృద్ధి చెందాలంటే సిహెచ్.బాబురావును భారీ మెజార్టీతో గెలిపించాలని టిడిపి జనసేన వైసిపి బిజెపిని ఓడించాలని కోరారు. బి.రాంబాబు, అమ్ములు, పి.సాంబి రెడ్డి, సూరిబాబు, సిఐటియు నాయకులు దయా, రమాదేవి పాల్గొన్నారు.

ఉదయభాను గెలుపు కోరుతూ ప్రచారం

జగ్గయ్యపేట : వైసిపి జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను గెలుపు కోరుతూ వారి కుమార్తె పద్మ ప్రియాంక, వారి కోడలు కావ్య, మేనల్లుడు ప్రతీక్ (బిన్ను), ఇంటురి శ్రీలత మండలంలోని కాకతీయ సిమెంట్ ఫ్యాక్టరీ క్వార్టర్స్‌లో గురువారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ, ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను చేసిన అభివద్ధిని తెలియపరుస్తూ మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరొకసారి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

శ్రీరాం తాతయ్య సతీమణి అమ్మాజీ ప్రచారం

జగ్గయ్యపేట : ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 19వ వార్డు, 18వ వార్డు చెరువు బజార్, మార్కండేయ బజార్‌లో టీడీపీ, జనసేన, బిజెపిల మహిళలు, నాయకులతో కలిసి శ్రీరాం తాతయ్య సతీమణి శ్రీరాం శ్రీదేవి, శ్రీరాం శ్రీవల్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటింటికి వెళ్లి తన భర్త శ్రీరాం తాతయ్య గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు గుర్తు చేసి, టిడిపి ప్రకటించిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల అమలు గురించి వివరించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాజగోపాల్ తాతయ్యను, ఎంపీగా కేశినేని శివనాద్ చిన్నిని మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్రయ్య ప్రచారం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం తక్కెళ్లపాడు, లింగాలపాడు, చందపురం కేతివీరునిపాడు, ఐతవరం, అంబారుపేట గ్రామాలలో శుక్రవారం నందిగామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందా వజ్రయ్య ప్రచారం నిర్వహించారు. నందిగామ అసెంబ్లీ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందా వజ్రయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కనకపూడి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వేల్పుల శివకృష్ణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు సీనియర్ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

వైసిపితో అభివృద్ధికి శ్రీకారం : నల్లగట్ల స్వామిదాస్

ప్రజాశక్తి - తిరువూరు : రెండోసారి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరువూరు నియోజకవర్గ అభివృద్ధికి శ్రీకారం చుట్టనున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్ అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికను అయన శుక్రవారం తిరువూరులోని ఎన్నికల కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. తిరువూరు పట్టణం చుట్టూ ఔటర్‌రింగ్ రోడ్ ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు. స్మార్ట్ సిటీగా తిరువూరును అభివృద్ధి చేయటం, తిరుపూరు పట్టణంలో రూ.100 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తానని చెప్పారు. తిరువూరు నియోజకవర్గంలో స్కిల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి నిరుద్యోగయువతకు శిక్షణ ఇప్పిస్తామన్నారు. తిరువూరు నియోజకవర్గాన్ని ఇండస్ట్రియల్ హబ్‌గా మార్చడంతో పాటు మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు కృషిచేయటమే కాకుండా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పారు.

కొండపల్లి లో సిపిఎం, కాంగ్రెస్స్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మునిసిపాలిటీ లో ఆర్ సి ఎం కాలనీ, రిక్షా కాలనీలలో ఎమ్మెల్యే అభ్యర్థి బొర్రా కిరణ్, సిపిఎం నాయకులు, కాంగ్రెస్స్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్స్ పార్టీకి అవకాశం ఇవ్వండి, పార్టీ ఇచ్చిన అన్ని హామీలు అమలు పరుస్తుందని, స్థానికంగా ప్రజలు ఇబ్బంది పడుతున్న థర్మల్ నుంచి వస్తున్న బూడిదను నివారిస్తామని, ఇంటింటికీ నీటి కుళాయి ఏర్పాటు చేస్తామని, కొండపల్లి మునిసిపాలిటీని మోడల్ మునిసిపాలిటీగా అభివృద్ధి చేస్తామని బొర్రా కిరణ్ అన్నారు. ఈ ప్రచారంలో అక్కల ప్రసాద్, కాంద్రకొండ అప్పారావు, రాగాల రాము, కొప్పుల చిన్నప్ప, చెరుకు ఆనందరావు, పోతురాజు, బాడిశ వెంకటేశ్వరరావు థామస్ పాల్ వున్నారు.

కంచికచర్లలో వైసిపి అభ్యర్థి జగన్మోహన్‌రావు రోడ్ షో

ప్రజాశక్తి - కంచికచర్ల : నందిగామ వైసిపి అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు శుక్రవారం రోడ్‌షో నిర్వహించారు. ఎన్నికల ప్రచార ఘట్టం ముగింపు దశకు రావటంతో ఎన్నికల ప్రచారంలో భాగంగా వేలాది మంది కార్యకర్తలతో కలిసి భారీ రోడ్‌షో నిర్వహించారు. స్థానిక పెట్రోల్ బంక్ సెంటర్ నుండి రోడ్‌షో ప్రారంభించారు. అభ్యర్థి జగన్మోహన్ రావు, సర్పంచ్ వేల్పుల సునీత, ఎంపిటిసి వేమా రోజా రమణి, సొసైటీ అధ్యక్షుడు కాలవ పెదబాబు తదితరుల ఎక్కారు. రోడ్ షో పొడవునా అభ్యర్థి జగన్మోహన్‌రావు ప్రజలకు అభివాదం చేస్తూ ఓట్ల అభ్యర్థించారు. రోడ్ షో వాహనానికి ముందు పెద్దఎత్తున మహిళలు నడిచారు. యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. పెట్రోల్ బంక్ సెంటర్ నుండి ప్రారంభమైన రోడ్ షో ర్యాలీ చెవిటికల్లు రోడ్ సెంటర్, బస్టాండ్ సెంటర్, నెహ్రూ సెంటర్, పెద్దబజారు, అరుంధతీ కాలనీ, అంబేద్కర్ కాలనీ మీదగా సాగింది. రోడ్ షో సందర్భంగా ప్రధాన రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు వేమా సురేష్ బాబు, నంబూరు పెదబాబు, అమర్లపూడి యోహాన్ పాల్గొన్నారు.

జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

జగ్గయ్యపేట : సంక్షేమ పాలన కొనసాగాలంటే మరొకసారి వైఎస్.జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వవిప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను గెలుపు కోరుతూ యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో మన సామినేని ఉదయభాను కంటికి కనిపించే అభివద్ధిని చేసి చూపించారన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా కేశినేని నానిని, ఎమ్మెల్యేగా సామినేని ఉదయభానుని గెలిపించాలని కోరారు.

సింగ్‌నగర్‌లో బాబూరావు గెలుపుకోసం ప్రచారంలో నాయకులు

నందిగామలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు ప్రచారం

కంచికచర్లలో వైసిపి అభ్యర్థి జగన్మోహన్‌రావు ప్రచారం

జగ్గయ్యపేటలో సామినేని గెలుపునకు హఫీజ్ ప్రచారం

జగ్గయ్యపేటలో శ్రీరాం తాతయ్య గెలుపునకు ప్రచారం

వన్‌టౌన్‌లో సిపిఐ అభ్యర్థి కోటేశ్వరరావుకు మద్దతుగా ప్రచారం

తిరువూరులో మాట్లాడుతున్న నల్లగట్ల స్వామిదాస్

విస్తృతంగా ప్రచారాలు

అవనిగడ్డలో బుద్ద ప్రసాద్ రోడ్ షో

అవనిగడ్డలో సింహాద్రి రమేష్ రోడ్ షో

చల్లపల్లిలో క్యాంపెయిన్ నిర్వహిస్తున్న జనసేన నాయకులు

పెదపారుపూడిలో కూటమి అభ్యర్థి ప్రచారం

సింహాద్రి రమేష్ బాబు రోడ్ షో

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం వైసిపి భ్యర్థి సింహాద్రి రమేష్ బాబు శుక్రవారం అవనిగడ్డ నుండి మోపిదేవి చల్లపల్లి మండలాల వరకు రోడ్ షో నిర్వహించారు సాయంత్రం నాలుగు గంటలకు అవనిగడ్డ పార్టీ కార్యాలయం నుండి రోడ్ షో ప్రారంభించారు ఈ సందర్భంగా వేలాదిమంది పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వాహనాల్లో తరలిరాగా రోడ్ షో నిర్వహిస్తూ అవనిగడ్డ రాజీవ్ సెంటర్లో ప్రసంగించారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే తమకు సంక్షేమ పథకాలు అందుతాయని నమ్మకంతో ప్రజలు ఉన్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తున్న తనకే తిరిగి ప్రజలు పట్టం కడతారంటూ రమేష్ బాబు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కృష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇన్‌ఛార్జ్ కడవకొల్లు నరసింహారావు నియో జకవర్గ యువనాయకులు సింహాద్రి వికాస్ ఎంపిపి తుంగల సుమతీదేవి జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీ నారాయణ గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా తదితరులు పాల్గొన్నారు.

బుద్ధ ప్రసాద్ కుటుంబం ప్రచారం

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌర్లను గెలిపించాలని కోరుతూ బుద్ధ ప్రసాద్ బాలశౌరి కుటుంబ సభ్యులతో పాటు కూటమి నాయకులు నాగాయలంక అవనిగడ్డ మండలాల్లో ప్రచారం నిర్వహించారు శుక్రవారం నాగాలంక మండలం ఎదురుమొండి దీవులలోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు బుద్ధ ప్రసాద్ కుమారుడు మండలి వెంకట్రాం కోడలు సాయి సుప్రియ అల్లుళ్ళు శీలం అశ్విని కుమార్, కనపర్తి అవనీంద్ర కుమార్తెలు కృష్ణ ప్రభ అవనిజ ఇంటింటికి వెళ్లి

ప్రచారంలో బుద్ద ప్రసాద్ కుటుంబ సభ్యులు

కోట్ల మీ అభ్యర్థులు వల్లభనేని బాలశౌరి మండలి బుద్ధ ప్రసాద్ లకు గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అశ్వరావుపాలెం గ్రామంలో కూడా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వల్లభనేని బాలశౌరి తనయుడు అనుదీప్ బుద్ధ ప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ కూటమి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కూటమి అధికారంలోకి వస్తేనే వర్గీకరణ

గన్నవరం : వైసీపీ పాలనను రాష్ట్ర ప్రజలు కోరుకోవటం లేదని,ఈ ఐదేళ్లలో విధ్వంసం, అరాచకాలు చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కష్ణ అన్నారు. గన్నవరం ఏబీ కన్వెన్షన్లో ఎస్సీ ఉప కులాల సమావేశం శుక్రవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి జైలులో ఉన్నప్పుడు పార్టీని నడిపిన తల్లి, చెల్లి కూడా ఇప్పుడు దూషించే పరిస్థితి వచ్చిందని, ఆయన పాలన తల్లి, చెల్లికి కూడా నచ్చలేదన్నారు. మాదిగ కార్పొరేషన్‌కు ఐదేళ్ళలో ఐదు పైసలు కూడా ఖర్చు పెట్టలేదన్నారు. ప్రత్యేకంగా ఉన్న ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కూడా ఇవ్వలేదన్నారు. మాదిగలకు సీట్లు కూడా తక్కువ ఇచ్చారన్నారు. ముందుచూపుతో ఆలోచన చేసే చంద్రబాబును అధికారంలోకి తీసుకురావాలన్నారు.

జనసేన అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ రోడ్ షో

ప్రజాశక్తి - అవనిగడ్డ : టిడిపి బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ నాగాయలంక మండలంలో రోడ్ షో నిర్వహించారు శుక్రవారం ఉదయం ఒక్కపట్ల వారి పాలెం నుంచి వందలాదిమంది టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు నాయకుల తో బుద్ధ ప్రసాద్ రోడ్ షో ప్రారంభించారు ఈ సందర్భంగా నాగాయలంక టీ కొత్తపాలెం తలకడ దీవి బర్రంకల నాలి గ్రామాల్లో రోడ్ షో ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ తరపున బందరు పార్లమెంట్ అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి అవనిగడ్డ నియోజకవర్గం నుండి అసెంబ్లీ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నట్లు చెప్పారు. తమ ఇరువురికి గాజు గ్లాస్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని బుద్ధ ప్రసాద్ అభ్యర్థించారు.

ఇంటింటి అభివృద్ధి చెందాలంటే మళ్ళీ మీ జగనే రావాలి

ప్రజాశక్తి - గుడివాడ రూరల్ : ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంది. 44 రోజులుగా విరామం అనేదే లేకుండా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కొడాలి నాని దూసుకుపోతున్నారు. శుక్రవారం గుడివాడ రూరల్ మండలంలో విస్తతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం మండలంలోని బొమ్ములూరు లక్ష్మి నగర్ కాలనీలో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కొడాలి నాని సాయంత్రం మండలంలోని కొత్త మల్లయపాలెం, పాత మల్లయపాలెం శ్రీకాళహస్తి కాలనీలో ప్రచారాన్ని చేపట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కొడాలి నానికు పూల వర్షం కురిపిస్తూ గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా గ్రామాల్లోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఎమ్మెల్యే కొడాలి నాని నివాళులర్పించారు. నాని మాట్లాడుతూ పథకాలన్నింటిని కొనసాగించాలంటే నిర్ణయించేది ఈ ఎన్నికలేనన్నారు. ఎన్నికల ప్రచారంలో కష్ణాజిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, గుడివాడ రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ మట్ట నాగమణి జాన్ విక్టర్, వెలగలేటి రమ్య పాల్గొన్నారు.

'సంక్షేమం కోసం చంద్రబాబును గెలిపించాలి'

ప్రజాశక్తి - ఉంగుటూరు : సర్వజనుల సంక్షేమం కోసం బాబును తిరిగి గెలిపించాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గన్నవరం నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు ముద్రబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని పెద్దావుటపల్లి గ్రామంలో శుక్రవారం టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు మచిలీపట్నం పార్లమెంటు జనసేన అభ్యర్థి వల్లభనేని బాలసౌరీలకు విజయాన్ని చేకూర్చాలని కోరుతూ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ముద్రబోయిన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ కొండేటి కొండలరావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండేటి వెంకటేశ్వరరావు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జనసేన, టిడిపి నాయకుల టీ క్యాంపెయిన్

ప్రజాశక్తి - చల్లపల్లి : స్థానిక బస్టాండ్ సెంటరులో కూటమి అభ్యర్థుల విజయం కోరుతూ జనసేన ఆధ్వర్యంలో శుక్రవారం టీ క్యాంపెయిన్ నిర్వహించారు. మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ కూటమి అభ్యర్థి వల్లభనేని బాలసౌరి సోదరుడు బాలకోటేశ్వరరావు, తెలుగు మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కష్ణకుమారిలు క్యాంపెయిన్ ప్రారంభించారు. జనసేన..టీడీపీ నేతలు బొందల పాటి వీరబాబు, జీవీ.తాతారావు, రావి రాజేశ్వర రావు, సోమిశెట్టి రాఘవేంద్రరావు, రావులపల్లి పండు, పినిశెట్టి నిరంజన్, గోవాడ రాము, మురళీకష్ణ తదితరులు పాల్గొన్నారు. అవనిగడ్డ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి గాజు గ్లాసు గుర్తుకు ఓట్లు వేసి వల్లభనేని బాలసౌరి, మండలి బుద్ధప్రసాద్‌ను గెలిపించాలని కోరారు.

వైసిపి అభ్యర్థి కొడాలి నాని ప్రచారం

ప్రజాశక్తి - గుడ్లవల్లేరు : గుడివాడ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని)ని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గుడ్లవల్లేరులో ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. స్థానిక నెహ్రూ నగర్, సంత రోడ్, నీలకంఠేశ్వరపురం పలు వార్డుల్లో భారీ ర్యాలీతో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైసిపి అమలు చేసే పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు గుదే రవి, ఎంపీటీసీ సభ్యులు పెనుమాల పూర్ణ కవిత రంగారావు పాల్గొన్నారు.

'కూటమికి వ్యతిరేకంగా ఓటు వేయాలి'

ప్రజాశక్తి - గుడ్లవల్లేరు : కూటమికి వ్యతిరేకంగా ఓటర్లు తమ ఓటును వేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్‌సిపి రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలో పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గుడివాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వడ్డాది రాజేష్‌కు తమ ఓట్లను వేసి కూటమి పార్టీలను తిప్పి కొట్టాలని కోరారు. దేశంలో అరాచకాలు సృష్టిస్తున్న బిజెపిని నామరూపాలు లేకుండా చేయాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారమే టిడిపి ధ్యేయం: వర్ల

ప్రజాశక్తి - పెదపారుపూడి : ప్రజా సమస్యల పరిష్కారమే టిడిపి ధ్యేయమని అందుకు త్వరలో జరగబోతున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, బిజెపి బలపరిచిన పామర్రు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి వర్లకుమార్ రాజాను సైకిల్ గుర్తుపై, బిజెపి, టిడిపి బలపరిచిన జనసేన మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరీని గాజు గ్లాస్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని వెంట్రప్రగడ గ్రామంలో కుమార్ రాజా రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, మాజీ ఎంపీపీ పునుకొల్లు వెంకట రత్న ప్రసాద్ (పాపాయి), తదితరులు పాల్గొన్నారు.

'సామినేని ఉదయభాను గెలుపునకు కృషి'

జగ్గయ్యపేట : మండలంలోని చిలకల్లు గ్రామంలో వడ్డెర సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు, వైసిపి నాయకులు శివరాత్రి కోటేశ్వరరావు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో పెట్టి సుమారు 600. హామీలను పెట్టి. అందులో ఏ హామీ కూడా అమలు చేయకుండా ప్రజలను మోసగించారని. కనీసం వెబ్సైట్లో కూడా లేకుండా చేశారని ఇప్పుడు 2024 లో కూడా మళ్లీ అదే హామీలతో ప్రజలను మోసం చేయటానికి చంద్రబాబు మేనిఫెస్టో పెట్టారని. ప్రజలను వాటిని నమ్మరని తెలిపారు. జగన్మోహన్ రెడ్డిని సామినేని ఉదయభాను మన ఓటు ద్వారా గెలిపిస్తే ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంటుందన్నారు. తమ కుల స్తులను మాత్రమే కాదు ఎస్టీ, ఎస్సీ, బీసీ అన్ని వర్గాల ప్రజలను ఆదరించిన ఘనత రాష్ట్రంలో జగన్‌ది అన్నారు.

సామినేని కుటుంబ సభ్యుల ప్రచారం

విజ్ఞతతో ఓటు హక్కును వినియోగించుకోండి

ఎన్నికల నిఘా వేదిక

గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న దృశ్యం

జగ్గయ్యపేట : ప్రతి పౌరుడు విజ్ఞతతో తన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్, సామాజిక వేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఓటర్ అవగాహన గోడపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయ నాయకులు చూపే డబ్బు, మద్యం లాంటి ప్రలోభాలకు గురికాకుండా కుల, మతాలకు అతీతంగా ఓటర్లు తమ హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థులు ఎవరు నచ్చకపోతే నోటాను వినియోగించుకోవాలె తప్ప నిర్లిప్తతతో ఎన్నికలకు దూరంగా ఉండరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయపూడి వెంకటేశ్వరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మొండితోక జగన్మోహన్‌రావు గెలుపునకు కృషి : వైసిపి

ప్రజాశక్తి - నందిగామ : చంద్రబాబు రద్దు చేసిన లిడ్ క్యాప్ (లెదర్ ఇండస్ట్రీ)ను వైఎస్ రాజశేఖర రెడ్డి పునరుద్ధరణ చేసి, మాదిగల అభివృద్ధి కోసం పని చేసిన వైసిపి గెలుపు కోసం ప్రతి ఒక్క మాదిగ సోదరులు ఓట్లు వేసి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని వైసీపీ రాష్ట్ర నాయకులు బోడపాటి బాబూరావు పేర్కొన్నారు. శుక్రవారం నందిగామలో ఆయన విలేకరుల సమావేశంలో బాబూరావు మాట్లాడుతూ విజయవాడ ఆటో నగర్‌లో ఉన్న లిడ్ క్యాప్ స్థలం చంద్రబాబు ఆక్రమించి ఒక ప్రైవేటు సంస్థకు కేటాయించటాన్ని చర్మకారుల సంఘం అడ్డుకుని కాపాడుకోవడంతో, జగన్ ప్రభుత్వం చర్మకారుల సంఘం చైర్మన్ పోస్ట్ కేటాయించారని తెలిపారు. చర్మకారుల సంఘానికి నిధులు ఇచ్చి చైర్మన్ పోస్ట్ ఇచ్చిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని చెప్పారు.

రూ.12 లక్షల అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి: కష్ణాజిల్లా పామర్రు నియోజకవర్గం పమిడిముక్కల మండలం వేల్పూరు గ్రామంలో శుక్రవారం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు భారీఎత్తున నిల్వ ఉంచిన అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. 129 కేసుల్లో ఉంచిన సుమారు 5,934 సీసాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.12 లక్షల వరకు ఉంటుందని అంచనా. టాటా ఏసీలో తరలిస్తున్న మద్యం స్వాధీనం చేసుకున్నట్టు ఎన్ఫోర్స్మెంట్ అధికారి జి.లక్ష్మీ తెలిపారు.

వైసిపి దాడిలో ఇద్దరు టిడిపి కార్యకర్తలకు గాయాలు

ప్రజాశక్తి - కంచికచర్ల : వైసిపి కార్యకర్తల దాడిలో ఇద్దరు టిడిపి కార్యకర్తలు గాయపడ్డారు. కంచికచర్ల మండలం గని ఆత్కూరు గ్రామంలో శుక్రవారం ఈ సంఘటన చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త తలపాటి వంశీ వాట్సాప్లో మద్యం విషయమై పోస్ట్ పెట్టాడు. దీంతో వైసిపి కార్యకర్త దామినేని శివరాం ప్రసాద్‌తోపాటు మరో ముగ్గురు ఆయనపై దాడిచేశారు. అలాగే ఎన్నికల ప్రచారంలో విస్తతంగా పాల్గొంటున్నాడన్న అక్కసుతో మరో టిడిపి కార్యకర్త చలపాటి అన్వేష్‌పై శివరాం ప్రసాద్ దాడిచేశాడు. ఈ ఘటనల్లో ఇద్దరికీ గాయాలు కావడంతో నందిగామ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాస్వామ్యానికి బలం ఎన్నికలే : ఎన్‌జిఒ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జిల్లాలోని ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షన్‌దారుల కుటుంబ సభ్యులు తమ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకునేలా ఎన్జీవో సంఘం కార్యవర్గం చొరవ తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ అన్నారు. గాంధీనగర్‌లోని ఎన్జీవో హోం జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల విధులను ఉద్యోగులకి 13వ తారీకు స్పెషల్ క్యాజువల్ ఇచ్చే సౌకర్యాన్ని కలిగించారని, కానీ వేరువేరు ప్రాంతాల్లో ఎన్నికలు చేస్తున్న ఉద్యోగులు 13వ తారీఖున ఎన్నికలు ముగించుకుని మొత్తం సామాగ్రిని చేరవేసి సంబంధిత కార్యక్రమాన్ని ముగించుకునేసరికి 14వ తారీకు అవుతుందని 14వ తారీకు అధికారులు ఏ పరిస్థితుల్లోనూ వివిధ జిల్లాల్లో ఉన్న తమ ఆఫీసులకు హాజరయ్యే పరిస్థితి లేదనీ, అందుకని వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని 14వ తారీకు ఉద్యోగులకు స్పెషల్ క్యాజువల్ లీవ్ సౌకర్యం కల్పించాలని ఎన్నికల సంఘాన్ని కోరామని తెలిపారు. మెడికల్ డిపార్ట్మెంట్, ఇతర డిపార్ట్మెంట్ ఉద్యోగుల్ని ఎమర్జెన్సీ సర్వీసెస్ కి, అంబులెన్స్ సర్వీసెస్ కి, ఫస్ట్ ఎయిడ్ సర్వీసెస్ కి, ఎన్నికల విధులకు సంబంధించిన బాధ్యతలు అప్పగించిన దష్ట్యా మిగిలిన సిబ్బందితో పాటు వారికి కూడా ఎన్నికల విధులకు సంబంధించిన రెమ్యూనరేషన్‌ను చెల్లించాలని కూడా రాష్ట్ర ఎన్జీవో సంఘం నాయకులతో కలిసి ఎన్నికల

సంఘం అధికారులకు వినతి పత్రాన్ని అందించామన్నారు. అనేక వేల మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం లేక ఓటు హక్కు నమోదు చేసుకోలేదని, అటువంటి వారి కోసం 13వ తారీకు తర్వాత వారందరికీ ఒక స్పెషల్ డ్రైవ్‌గా పోస్టల్ బ్యాలెట్ వేసుకునే సౌకర్యాన్ని కల్పించాల్సిందిగా ఎన్నికల సంఘానికి రాష్ట్ర నాయకులు విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. కార్యదర్శి ఎండి ఇక్బాల్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వంతోనైనా ఉద్యోగ సంఘాలు పోరాటాల ద్వారానే మన హక్కులను సాధించుకోగలమన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు పి.రమేష్, రాజబాబు, బి.సతీష్ కుమార్, డి.విశ్వనాథ్, నాగేంద్ర బి.వి.రమణ, రామకృష్ణ శ్రీరామ్, మహిళా విభాగం నాయకురాలు శివలీల విజయశ్రీ తాలుకా యూనిట్ల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఐస్‌క్రీమ్ పార్లర్ ప్రారంభం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు క్లస్టర్ పరిధిలోని లక్ష్మీ పురంలో విజయ డైరీ వారి ఐస్ క్రీమ్ పార్లర్‌ను కృష్ణామిల్క్ యూనియన్ జిల్లా బోర్డ్ డైరెక్టర్స్ శ్రీ బొట్టు రామచంద్ర, నెక్కలకు వాణి శ్రీ, జిల్లా ట్రస్ట్ సభ్యులు పల్నాటి సత్యనారాయణ, ముక్కమాల విజయలక్ష్మి, మేనేజర్ టి.సాంబశివమూర్తి సంయుక్తంగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ కృష్ణ మిల్క్ యూనియన్ నుంచి నేరుగా పాలలోని సంపూర్ణ సుగుణాలతో రూపొందించిన విజయ డైరీ ఐస్ క్రీంను వాడటం ఉత్తమం అన్నారు. బయట దొరికే పిండి పదార్థాలతో తయారైన ఐస్ క్రీమ్ వాడటం వల్ల అనారోగ్యాలు పాలవుతారని, కల్తీ లేని స్వచ్ఛమైన పాలతో తయారు చేసిన విజయ ఐస్‌క్రీమ్ వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిడిఎం సుభాష్, ఏరియా మేనేజర్ నాగమల్లేశ్వర రావు, సంఘ అధ్యక్షులు సుశీల, సంగమేశ్వరరావు, నాగేశ్వరావు, శ్రీనివాసరెడ్డి, శేషగిరిరావు, వెంకటరెడ్డి, వెంకటేశ్వరావు, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంజి మోటార్స్ శతాబ్ది ఉత్సవాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎం.జి.మోటార్స్ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు సంస్థ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ సతీందర్ సింగ్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటోమొబైల్ రంగంలో అగ్రగామిగా నున్న ఎం. జి.మోటార్స్ ఎప్పటికపుడు నూతన ఆవిష్క ర ణలు తీసుకువస్తున్న మని అన్నారు. వంద సమత్సరాలు సందర్భంగా ఎవర్ గ్రీన్, బ్లాక్ ఫినిష్ రూఫ్‌తో డార్క్ ఫినిష్ ఎలిమెంట్‌తో నూతన ఎడిషన్ తీసుకువచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా కస్టమర్లకు అభిరుచికి అనుగుణంగా నూతన ఉత్పత్తులు అందించడంలో తమ సంస్థ ముందుంటుందన్నారు.

టిడిపి నాయకుడు బేగ్ ఇంట్లో అధికారుల ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎంఎస్.బేగ్ గృహంలో ఎన్నికల అధికారులు, పోలీసులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రెండు బృందాలుగా ఎమ్.ఎస్.బేగ్ గృహం, కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ తమ ఇమేజ్ దెబ్బకొట్టాలనే ఇలా ఎన్నికల అధికారులకు వైసిపి నాయకులు తప్పుడు ఫిర్యాదు చేసి ఉంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తనిఖీలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా మైనారిటీ నాయకుడు మీద దాడిగా అభివర్ణించారు. తన కుటుంబం నీతి నిజాయితీలకు మారుపేరుగా నిలిచిందని, ఈ మాట పశ్చిమ నియోజకవర్గంలో ఎవరిని అడిగా చెప్తారని అన్నారు.

దద్దోజనం పంపిణీ

జగ్గయ్యపేట : ఎన్టీఆర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం బిల్డింగు కమిటీ చైర్మన్ పేరూరి నరసింహారావు సౌజన్యంతో అక్షయ తృతీయ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద గల వారి షాపు పిఎన్ ఆర్ ట్రేడర్ వద్ద శుక్రవారం దద్దోజనం, కూలింగ్ వాటర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి కొత్తమాసు రామారావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం లీగల్ అడ్వైజరు రాయపూడి శ్రీ నివాసరావు, వాసవి క్లబ్ కొత్త కృష్ణారావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు చిన్నం ప్రసాద్, జిల్లా ఆర్యవైశ్య సంఘం పబ్లిక్ రిలేషన్స్ చైర్మన్ కాకరపర్తి సోమేశ్వర రావు, సంఘసభ్యులు పాల్గొన్నారు.

లిటిల్ బ్రైన్స్ పాఠశాలకు స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :

నగరంలోని లిటిల్ బ్రెయిన్స్ పాఠశాలకు ' స్కూల్ ఎక్స్ లెన్స్ - 2024' అవార్డు లభించిందని పాఠశాల డైరెక్టర్, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ఫణి కుమార్ ముక్తేవీ తెలిపారు. నగరంలోని స్కూల్ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూ ఢిల్లీలో జరిగినగ్లోబల్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్ కాంక్లేవ్ -2024లో ఎఐసిటిఇ న్యూఢిల్లీ చైర్మన్ ప్రొఫెసర్ టి.జి.సీతారాం చేతుల మీదుగా ఈ అవార్డు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గుజరాత్, మహారాష్ట్ర, చండీఘర్, పంజాబ్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్ ఇంకా మరెన్నో రాష్ట్రాల నుండి వచ్చిన సీనియర్ ఐఎఎస్ ఆఫీసర్లు, యూనివర్సిటీ వైస్ చాన్సలర్,

ప్రముఖ విద్యా వేత్తలు, పాల్గొని నూతన విద్యా విధానంపై చర్చించినట్లు తెలిపారు. తమ పాఠశాలలో ఉపయోగించే ఉత్తమమైన సూక్ష్మ బోధనా పద్ధతులు, ఆధునిక బోధనా పద్ధతుల ద్వారా పిల్లలలో సృజనాత్మకత వెలికితీస్తున్నామని తెలిపారు. అందుకే అత్యంత ప్రతిష్టాత్మక అవార్డు తమ పాఠశాలకు లభించిందని తెలిపారు. అవార్డు ప్రదానోత్సవం లో ఎ పి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సి ఇ ఓ పి. రాజ బాబు, లిటిల్ బ్రైన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీనా పాల్గొన్నారు.

జూన్లో తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - ఉంగుటూరు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (హైస్కూల్ ప్లస్)లో కో ఎడ్యుకేషన్ జూనియర్ కాలేజి (ఇంగ్లీష్ మీడియం) 2024- 25 సంవత్సరం జూన్ నుండి తరగతులు ప్రారంభం కానున్నాయి అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు/ ప్రిన్సిపాల్ సిహెచ్.అనిత అన్నారు. శుక్రవారం అనిత మీడియాతో మాట్లాడుతూ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ ఇంటర్ కోర్సులు ఎంపిసి (ఇంగ్లీషు మీడియం) 40 సీట్లు, సిఇసి (ఇంగ్లీషు మీడియం) 40 సీట్లు ఉన్నాయని జూన్ 1 నుండి తరగతులు ప్రారంభం అవుతాయని అన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ, విశాలమైన క్రీడా ప్రాంగణం, ఐఎఫ్‌పి ద్వారా ఆధునిక విద్యాబోధన, ప్రభుత్వ పథకాల వర్తింపు, ఎన్ఆర్ఐల ఆర్థిక సహాయంతో సమకూర్చిన ఆధునిక కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌ల సౌకర్యం ఉన్నాయని విద్యార్థులు సంప్రదించాలని తెలిపారు. నెం: 9494077507కు సంప్రదించాలన్నారు.

ఓటరు భాగస్వామ్యం...ప్రజాస్వామ్యానికి బలం

సిబిసి అధికారి ఆర్.రమేష్ చంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : దేశ, రాష్ట్ర భవిష్యత్ నిర్మాణంలో నిర్ణయాత్మకమైన యువ ఓటర్లు, పెద్ద సంఖ్యలో ఓటింగ్ లో పాల్గొనాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) కృష్ణా, గుంటూరు జిల్లాల క్షేత్ర ప్రచార అధికారి ఆర్.రమేష్‌చంద్ర విజ్ఞప్తి చేశారు. యువత భాగస్వా మ్యంతో అభ్యర్థులు, ప్రభుత్వా లపై బాధ్యత పెరిగి ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. ఎన్నికల పర్వం, దేశానికి గర్వం నినాదంతో నాలుగో విడతలో మే

13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలు, రాష్ట్ర శాసనసభ ఎన్నికల కోసం ఎన్నికల సంఘం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో క్రమబద్ధమైన ఓటరు విద్య, ఎన్నికలలో భాగస్వామ్యం కోసం వివిధ చైతన్య కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. ఓటింగ్ శాతం పెంచడం లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో కూడా విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశాలలు, ఇతర జన సమర్థ కేంద్రాల్లో ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వహించినట్లు రమేశ్చంద్ర తెలిపారు. వేసవిని వృష్టిలో పెట్టుకుని కృష్ణా జిల్లా ఎన్నికల సంఘం ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వివిధ ఉపశమన చర్యలను తీసుకుందని, ఓటర్లు మే 13వ తేదీన ఓటు వేయడానికి పెద్ద సంఖ్యలో ముందుకు రావాలని ఆర్ రమేశ్చంద్ర విజ్ఞప్తి చేశారు.

నందిగామలో రహదారులు జలమయం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో శుక్రవారం కురిసిన అకాల వర్షానికి రహదారులు జలమయ మయ్యాయి. నందిగామ రామన్న పేట రోడ్డులో జిల్లా కోర్టు ముందుగల డ్రైనేజీ వర్షానికి డ్రెయినేజీలోకి నీరు పోయే సౌకర్యం లేక నీరు పోలేక వర్షపునీరు రోడ్డుపై నిలబడింది. భారత్ టాకీస్ సెంటర్, రహదారి బంగ్లా, గాంధీ సెంటర్ తదితర ప్రాంతాల్లో వర్షపు పోయే మార్గం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని పాదచారులు, గ్రామవాసులు, ద్విచక్ర వాహన చోదకులు, కోరుతున్నారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థిని

ఉత్సాహంగా వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి - తిరువూరు : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గత 15 రోజులుగా 6 నుండి 10వ తరగతుల విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణా తరగతులు విజయవంతంగా జరుగుతున్నాయి. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా బోధకులు చెప్పే వాటిపై దృష్టి పెడుతున్నారు. స్పోకెన్ ఇంగ్లీష్, జనరల్ అండ్ లాజికల్ మ్యాథ్స్, కథలు చెప్పడం, మ్యాజిక్ చేయడం, కొన్ని మ్యాజిక్ అంశాలను విద్యార్థుల కు నేర్పించడం, వివిధ మూఢ నమ్మకాలను ఎందుకు నమ్మకూడదు వంటి అంశాలపై చర్చ పెట్టి వారిలోని సజనాత్మకతను బయటకు తేయిస్తున్నారు. గెస్ట్ లెక్చర్స్ 120 దేశాల కరెన్సీ, నాణాలు ప్రదర్శన నిర్వహిస్తున్నారు. సుమారు 100 మంది విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరవుతుండటంతో ఈ ఉచిత వేసవి తరగతులకు ప్రత్యేకత ఏర్పడింది.

ఎఆర్ టెక్నాలజీతో వినూత్న మార్పులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :

ఎన్నికల సందర్భంగా రాజకీయ నాయకుల ప్రచారం, ఓటర్ల వివరాలు తెలుసుకునేందుకు ప్రముఖ టెక్ కంపెనీ టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ అగ్మెంటెడ్ రియాలిటీ టెక్నాలజీ అభివద్ధి చేసినట్లు సంస్థ ప్రతినిధి కుమార్ ఒక ప్రకటనలలో తెలిపారు. అన్ని రకాలైన సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించేందుకు తమ సంస్థ పని చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో ఈ టెక్నాలజీ వినియోగిస్తున్నారని అన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.